క్లుప్తంగా

పోగొట్టుకున్న సొమ్ము బాధితుడికి అప్పగింత

బాధితుడికి సొమ్మును అప్పగిస్తున్న సైబర్ క్రైమ్ సీఐ దాసు

ఏలూరు టౌన్: సైబర్ నేరంలో పోగొట్టుకున్న సొమ్మును సైబర్ సెల్ అధికారులు రికవరీ చేసి ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిషోర్ ఆదేశాలతో బాధితులకు అప్పగించారు. పెదపాడు మండలం దాసరిగూడెం గ్రామానికి చెందిన పోలిమెట్ల భిక్షాలు అనే వ్యక్తి సైబర్ నేరగాళ్ల మోసంలో చిక్కుకుని భారీగా డబ్బులు పోగొట్టుకున్నాడు. అనంతరం సైబర్ సెల్ పోలీసులను ఆశ్రయించగా దర్యాప్తు ప్రారంభించారు. ఏలూరు సైబర్ సెల్ సీఐ దాసు ఆధ్వర్యంలో చట్టం మేరకు కోర్ట్ ఆఫ్ ఆర్డర్‌తో బాధితునికి రావాల్సిన రూ.1.69 లక్షల నగదును బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సీఐ దాసు మాట్లాడుతూ ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. నేరం జరిగిన వెంటనే బాధితులు సైబర్‌సెల్‌ను ఆశ్రయిస్తే న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతదేహానికి అంత్యక్రియలు

అంత్యక్రియలు నిర్వహిస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: ఉందుర్తి పాల్ ఫౌండేషన్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో బుధవారం గుర్తుతెలియని వ్యక్తి మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించినట్లు ఫౌండేషన్ చైర్మన్ ప్రసన్నకుమార్ ఉందుర్తి తెలిపారు. ఈనెల 2వ తేదీన తణుకు ఆర్టీసీ బస్టాండ్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉండగా తణుకు పట్టణ పోలీసులు జిల్లా కేంద్ర ఆస్పత్రి మార్చురీలో మృతదేహాన్ని ఉంచారని, అయితే బంధువులు ఎవరూ రాకపోవడంతో పోలీసుల సూచనల మేరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు చేసినట్లు చెప్పారు.

చోరీలపై రైతులతో సమావేశం

రైతులతో మాట్లాడుతున్న డీఎస్పీ ప్రసాద్

పెదవేగి: రాయన్నపాలెంలో జరిగిన చోరీ ఘటనపై 'సాక్షి' దినపత్రికలో ప్రచురితమైన కథనంపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ స్పందించారు. ఆయన ఆదేశాలు, నూజివీడు డీఎస్పీ కేవీవీఎన్ ప్రసాద్ సూచనల మేరకు పెదవేగి ఎస్సై హరి గోపాల్ బుధవారం కొండలరావుపాలెంలో రైతులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, వ్యవసాయ విద్యుత్ సరఫరాకు కీలకమైన ట్రాన్స్‌ఫార్మర్లు దొంగలపాలు కాకుండా రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ప్రధాన ప్రాంతాలు, పొలాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాల్సిన ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.

సాక్షి స్పందన

కావడి సేవ.. భక్తికి తోవ

- రేపు శింగరాయపాలెం ఆలయంలో ఉత్సవం
- తమిళనాడు పళని తరహాలో ఆడి కృత్తిక కావడి సేవ
- ఏర్పాట్లు చేస్తున్న దేవదాయ శాఖ

శింగరాయపాలెం దేవస్థానంలో భక్తుల కోసం సిద్ధం చేసిన కావడిలు

శింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

ముదినేపల్లి (కైకలూరు): ఆడి కృత్తిక కావడి సేవా మహోత్సవానికి శింగరాయపాలెం - చేవూరుపాలెం సెంటర్‌లో కొలువైన వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం సిద్ధమయ్యింది. తమిళనాడు రాష్ట్రం పళినిలో జరిగే కావడి సేవను రెండో ఏడాది శింగరాయపాలెంలో నిర్వహిస్తున్నారు. గతేడాది భక్తుల నుంచి వచ్చిన స్పందన చూసి ఈ ఏడాది కావడి ఉత్సవానికి మరిన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. శుక్రవారం కావడి సేవతో పాటు గ్రామోత్సవం, శాంతికల్యాణం నిర్వహించనున్నారు. కావడి ఉత్సవానికి 500 మంది భక్తులు పాల్గొంటారని కావడిలను దేవస్థానం సిద్ధం చేసింది. బుధవారం నాటికి 300 మంది పైబడి భక్తులు పేర్లు నమోదు చేసుకోవడం విశేషం. ఈ వేడుకకు పురాణ ప్రాశస్త్యం ఉంది. భక్తులు తమ భుజాలపై కావడి మోస్తూ మురుగన్‌ను దర్శించుకోవడం ఆనవాయితీగా మారింది. ఇదే పద్ధతిని సింగరాయపాలెం దేవస్థానంలో గతేడాది నుంచి అమలు చేస్తున్నారు.

కార్యక్రమాలు ఇలా..

ఈనెల 7వ తేదీ విఘ్నేశ్వర, గో పూజా, పుణ్యాహవచన, పంచగవ్య ప్రాసన, సర్వసూక్త పారాయణ, గ్రామోత్సవం, అభిషేకాలు, శాంతి కల్యాణం నిర్వహిస్తున్నారు. కావడి సేవలో పాల్గొనే భక్తులు రూ.558 చెల్లిస్తే దేవస్థానం కావడి అందిస్తుంది. కావడి ఉత్సవంలో పాల్గొనే భక్తులు పురుషు వస్త్రాలు మాత్రమే ధరించాలని దేవస్థాన సిబ్బంది చెప్పారు. అదే రోజు 3 వేల మంది భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఒక్క కావడి ఉత్సవానికి దాదాపు 1,500 మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఆలయ చైర్మన్ బొంగు రవికుమార్ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

కావడి సేవ ఒక భక్తి మార్గం

ఆడికృత్తిక నక్షత్రం రోజున వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి కావడి సేవ చేయడంతో ఇష్ట కామ్య సిద్ధి లభిస్తుంది. దేవస్థానం తరుపున 500 కావడిలు సిద్ధం చేశాం. పాలు, నెయ్యి, పుష్పాలు, చందన, పండ్లు, పంచామృత, బెల్లం ఇలా వివిధ రూపాల్లో స్వామికి కావడిని సమర్పించవచ్చు. భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేస్తున్నాం. భక్తులు పెద్ద ఎత్తున హాజరవ్వండి.

– ఆర్.గంగాశ్రీదేవి, సహాయ కమిషనర్, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం, శింగరాయపాలెం

ఏలూరు జీజీహెచ్‌లో అమానుష ఘటన

బాలింతకు హెచ్ఐవీ అంటూ వైద్యుల నిర్లక్ష్యం

ఏలూరు టౌన్: ఏలూరు సర్వజన ఆసుపత్రిలో పేద వర్గాల ప్రజలకు సరైన వైద్య సేవలు అందడం లేదు. అప్పులు చేసి కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లలేని స్థితిలో ఉన్న పేదలు ఏలూరు జీజీహెచ్‌కు వైద్యం కోసం వస్తుంటారు. అయితే, ఇక్కడ గర్భిణులు, బాలింతలు పడుతున్న పాట్లు వర్ణనాతీతంగా మారాయి. రోజుకో సంఘటనతో ఏలూరు జీజీహెచ్‌లోని ఎంసీహెచ్ వైద్యులు, సిబ్బంది ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూనే ఉన్నారు. తాజాగా, ఒక బాలింతకు రక్త పరీక్షల రిపోర్టులో హెచ్ఐవీ పాజిటివ్ వచ్చిందంటూ వైద్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బంధువులందరినీ పిలిచి అందరి ముందూ అవమానకరంగా మాట్లాడారని బాధితులు చెబుతున్నారు. తీరా బుధవారం అదే బాలింతకు ఏలూరులోని ప్రైవేటు ల్యాబ్‌లో రక్త పరీక్షలు చేయించగా 'నెగిటివ్' రావడంతో బాధితురాలి భర్త, బంధువులు ఏలూరు జీజీహెచ్‌లో ఆందోళనకు దిగారు. వైద్యులు, సిబ్బంది తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

అసలేం జరిగిందంటే?

ఏలూరు జిల్లా కైకలూరు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి ఓ మహిళ ప్రసూతి కోసం ఏలూరు సర్వజన ఆసుపత్రిలో చేరింది. ఆమె జీజీహెచ్‌లో చేరిన వెంటనే పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం వైద్యులు ఆమెకు రక్త పరీక్షలు చేయించారు. ఈ పరీక్షల్లో బాలింతకు హెచ్ఐవీ పాజిటివ్ వచ్చిందంటూ ఆసుపత్రిలో హడావిడి చేశారు. బాధితులకు కౌన్సిలింగ్ ఇవ్వడమో, లేదా గోప్యంగా చెప్పి వైద్య చికిత్స అందించడమో చేయకుండా.. ఆమె బంధువులందరినీ పిలిచి మరీ అవమానకరంగా మాట్లాడటం పట్ల వారంతా తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఏలూరు జీజీహెచ్‌లో బాధితులకు నచ్చజెబుతున్న టూటౌన్ సీఐ అశోక్‌కుమార్

ప్రైవేట్ ల్యాబ్‌లో బయటపడిన నిజం

బుధవారం ఏలూరులోని ఓ ప్రైవేటు ల్యాబ్‌లో ఆమెకు మళ్లీ రక్త పరీక్షలు చేయించగా హెచ్ఐవీ 'నెగిటివ్' వచ్చింది. దీంతో బాధితురాలి బంధువులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తమకు జరిగిన అవమానంతో తీవ్ర మానసిక వేదనకు గురై చనిపోదామని నిర్ణయించుకున్నామని, తీరా బయట రక్త పరీక్షలు చేయిస్తే నెగిటివ్ వచ్చిందని బాధితులు తెలిపారు. ఏలూరు జీజీహెచ్‌లో వైద్యం సరిగా అందించే పరిస్థితి లేదని, ఇక్కడి సిబ్బంది ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బాలింత భర్త కన్నీటిపర్యంతమవుతూ ఆవేదన వ్యక్తం చేశారు.

శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించాలి

పెదవేగి : కొప్పాకలోని వరి పొలాలు, పీఏసీఎస్‌ను ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ మనజీర్ జీలానీ సమూన్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో పాటు ఆర్ఎస్‌కే అసిస్టెంట్‌తో పంటల ప్రస్తుత పరిస్థితి, సాగు విస్తీర్ణం, పంట ఎదుగుదల దశ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే చర్యలు, ఏపీఐఎంఎస్ యాప్ ద్వారా ఎరువుల పంపిణీ, అలాగే పీఎంఎఫ్‌బీవై పంట బీమా నమోదు పురోగతి, రైతుల స్పందనపై సమగ్రంగా ఆరా తీశారు. డైరెక్టర్ మాట్లాడుతూ... పీఎంఎఫ్‌బీవై పంట బీమా పథకంలో అర్హులైన ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేసుకొని, గడువులోపు ప్రీమియం చెల్లించి తమ పంటలను ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాల నుంచి రక్షించుకోవాలని సూచించారు. రైతులు సహజ వ్యవసాయ పద్ధతులను విస్తృతంగా అవలంబించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, నేల సారాన్ని పెంపొందించి, వాతావరణ మార్పులను తట్టుకునే స్థిరమైన వ్యవసాయాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఎల్‌నినో పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ వ్యవసాయ పద్ధతులను పాటించాలని రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏలూరు జిల్లా వ్యవసాయ అధికారి హబీబ్ బాషా, ఏలూరు ఏడీఏ ఈ అనిల కుమారి, డీపీఎం శ్రీ బి.వెంకటేష్, డీఎం (మార్క్‌ఫెడ్) ఎల్‌డీవీ ప్రసాద్ గుప్త, పీఏసీఎస్ చైర్పర్సన్ కొసరాజు వీరవెంకట వరప్రసాద్, పీఏసీఎస్ సెక్రటరీ రమేష్, వీరగంటి రాంబాబు, వేగొంట శ్రీనివాసరావు, ఆర్ఎస్‌కే సిబ్బంది, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రైతులతో మాట్లాడుతున్న డైరెక్టర్ మనజీర్ జిలానీ సమూన్

వైఎస్సార్‌సీపీని అణగదొక్కాలని చూస్తున్నారు

మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు

నూజివీడు: పోలీసు యంత్రాంగాన్ని ఉపయోగించి రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీని అణగదొక్కేందుకు చంద్రబాబు ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా అది సాధ్యమయ్యేది కాదని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు అంబటి రాంబాబు స్పష్టం చేశారు. నూజివీడులో బుధవారం రాత్రి వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అంబటి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మహమ్మద్ ముస్తాఫాపై రాజకీయంగా కక్ష కట్టి కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్‌ల కింద కేసు పెట్టడం దారుణమన్నారు. ఆయన అందుబాటులో లేకపోతే ఆయన కుమార్తె నూరీ పాతిమా ఇంటితోపాటు ఆ అపార్ట్‌మెంట్‌లో ఉన్న ఏడెనిమిది ఫ్లాట్‌లను రాత్రిపూట తనిఖీ చేయడం దారుణమన్నారు. ఇటీవల ఆలూరులో ఒక మహిళను వేధించినట్లు, చీర చించినట్లు ఎమ్మెల్యే విరూపాక్షిపై కేసు పెట్టారని, తీరా చూస్తే ఆమె భర్తే చించి కేసు పెట్టాలనే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలా లేనిపోని కేసులు నమోదు చేసి వైఎస్సార్‌సీపీ నాయకులను, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులను జైల్లో ఉంచాలనే చంద్రబాబు ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరిస్తోందని ధ్వజమెత్తారు. రాష్ట్రంలోని ప్రజల సమస్యలను పట్టించుకోని ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ గొంతును నొక్కేయడానికి మాత్రం పోలీసు వ్యవస్థను వాడుతోందన్నారు. పొగాకు రైతులను పరామర్శించడానికి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి దేవరపల్లి వెళ్తే అక్కడ ఒక్క పోలీస్ లేడన్నారు. జడ్ ప్లస్ సెక్యూరిటీలో ఉన్న వ్యక్తి, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనకు వేలాది మంది ప్రజలు వస్తే ప్రభుత్వం సెక్యూరిటీని ఇవ్వకపోవడం దారుణమన్నారు. వైఎస్సార్ సీపీ నేతల అక్రమ అరెస్టులపై రాబోయే రోజుల్లో పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో చర్చించి కార్యాచరణకు దిగుతామన్నారు. మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, గుంటూరు సిటీ అధ్యక్షురాలు నూరీఫాతిమా, తాడికొండ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు, విజయవాడ సిటీ నాయకులు పోతిన మహేష్, గుంటూరు ఏఎంసీ మాజీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ పాల్గొన్నారు.

నూజివీడులో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న అంబటి రాంబాబు

రోడ్డు విస్తరణలో ఇల్లు తొలగిస్తున్నారని..

బుట్టాయగూడెం : రోడ్డు విస్తరణ పనుల్లో ఇల్లు తొలగింపునకు గురవుతుందన్న మనస్తాపంతో జీలుగుమిల్లి మండలం కనకాపురంనకు చెందిన వి.శ్రీనివాస్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. వివరాల ప్రకారం జాతీయ రహదారి భూసేకరణలో భాగంగా శ్రీనివాస్ ఇల్లు కూల్చేయాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. దీంతో మనస్తాపానికి గురైన శ్రీనివాస్ రెవెన్యూ అధికారుల సమక్షంలోనే ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు ప్రయత్నించాడు. అప్రమత్తమైన కొందరు వ్యక్తులు వెంటనే స్పందించి అతని చేతిలోని పెట్రోల్ బాటిల్‌ను లాక్కున్నారు. రోడ్డు వెడల్పు పనుల్లో మొదట తన నివాసాన్ని తొలగించమని అధికారులు చెప్పారని, కానీ ఇప్పుడు ఇల్లు ఖాళీ చేయాలని అధికారులు చెప్పడంతో ఆత్మహత్యకు ప్రయత్నించినట్లు శ్రీనివాస్ తెలిపాడు. ప్రభుత్వ అధికారులు స్పందించి తమ కుటుంబానికి తగిన న్యాయం చేయాలని బాధితుడు కోరుతున్నాడు.

ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న శ్రీనివాస్

అన్నదాతలూ.. తస్మాత్ జాగ్రత్త

- ఎల్‌నినో ప్రభావం నుంచి పంటలను కాపాడుకోవాలి
- వ్యవసాయ శాస్త్రవేత్తల సూచన

మునునూరు : రైతన్నలు తమ పంటలను ఎల్‌నినో ప్రభావం నుంచి కాపాడుకోవాలని ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు సూచించారు. మండలంలోని వలసపల్లిలో బుధవారం మండల వ్యవసాయ శాఖాధికారి ఆలూరు చాముండేశ్వరి ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ కంబాట్ బృందం, ఏరువాక కేంద్రం, వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్తలు పంటల సాగుపై ఎల్ నినో ప్రభావం అనే అంశంపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన శాస్త్రవేత్తలు డా. కె.ఫణికుమార్, డా.ఎన్. నాగేంద్ర బాబు మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ప్రధాన పొలంలో వరి పంట సుడులు తిరిగి ఎండినట్లయితే, పంట తిరిగి కోలుకోవడానికి లీటరు నీటికి 20 గ్రాముల యూరియా కలుపుకొని పిచికారీ చేసుకోవాలని సూచించారు. రసాయనిక ఎరువుల మోతాదును 25 శాతం వరకు తగ్గించుకునేందుకు, జీవన ఎరువులైన అజటోబాక్టర్, అజోస్పిరిల్లమ్‌ను ఎకరాకు 500 గ్రాముల చొప్పున 500 లీటర్ల నీటిలో కలిపి అందించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటలుగా మినుములు, పెసలు, కందులు సాగు చేసుకోవాలన్నారు. విత్తనం వేసే ముందు బంకమట్టి, బూడిద నీటిలో కలిపి విత్తన గుళికలు తయారు చేయాలని తెలిపారు. దీనివల్ల మొలక శాతం తగ్గకుండా, పురుగు బారిన పడకుండా, వర్షం పడే వరకు విత్తనాలకు నష్టం వాటిల్లదని వివరించారు. రైతు సమాచార కేంద్రం పొందుపరిచిన యూట్యూబ్ లింక్‌ను సబ్‌స్క్రైబ్ చేసుకుని, పంటలకు సంబంధించి రూపొందించిన సాంకేతికతను వీక్షించాలని కోరారు. రైతులు సాగులో ఖర్చు తగ్గించుకుని అదనపు ఆదాయాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్ సునీత, రైతు సేవా కేంద్రం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

వలసపల్లిలో రైతులకు అవగాహన సదస్సు

తప్పుడు ప్రచారంపై మహిళ ఫిర్యాదు

కైకలూరు: ఓ మహిళ తనపై తప్పుడు ప్రచారం చేస్తోందని కైకలూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో చటాకాయికి చెందిన ఘంటసాల ఆమని ఫిర్యాదు చేయగా.. పోలీసులు ముగ్గురిపై బుధవారం కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. ఘంటసాల అమని, చందు దంపతులు. వీరికి కొన్నేళ్లుగా కొల్లి బాబీ అనే వ్యక్తి పరిచయం. ఈ నేపథ్యంలో ఆమనిపై బాబీ భార్య దుర్గాదేవి తప్పుడు ప్రచారం చేస్తున్నారు. దీంతో దుర్గాదేవి, ఆమె తల్లి చెనుబోలు వరలక్ష్మి, దుర్గాదేవీకి సోదరుడు వరుసైన వట్టిపులుసు మంగారావుపై ఆమని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా.. తన భర్త బాబీ తనను నిర్లక్ష్యం చేస్తూ పుట్టింటికి పంపించాడని, దీనికి వివాహేతర సంబంధమే కారణమని దుర్గాదేవి ఇటీవల ఇచ్చిన ఫిర్యాదుపైనా పోలీసు కేసు నమోదు చేశారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Services

GOLD FINANCE

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) 100% జెన్యూన్.✆ 81422 92071 [B-235]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

గురుకులంలో విద్యార్థిని తల్లికి చేదు అనుభవం

- విద్యార్థిని పుట్టినరోజు జరిపేందుకు వెళ్లిన బాలిక తల్లి, కుటుంబ సభ్యులు
- వారిని బయటకు వెళ్లాలని సూచించిన ప్రిన్సిపాల్
- అవమానించారని తల్లి ఆరోపణ

ద్వారకాతిరుమల : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో చదువుతున్న శ్రీవిద్య అనే ఐదవ తరగతి విద్యార్థిని పుట్టినరోజు వేడుకకు వెళ్లిన ఆమె తల్లికి తీవ్ర అవమానం ఎదురైంది. కూతురు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేయించి, భోజనం తినిపించేందుకు తల్లి సుధారాణి, పెద్దమ్మ, అక్క ఉదయం 11.30 గంటలకు పాఠశాలకు వెళ్లారు. అయితే ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వారిని గేటు బయటే మండుటెండలో నిలబెట్టారు. ఆ తర్వాత లోపలికి అనుమతించి రిజిస్టర్‌లో సంతకం చేయించుకున్నాక, ప్రిన్సిపాల్ పూజారి పద్మావతి వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక్క తల్లి మాత్రమే ఉండాలని, మిగతావారు బయటకు వెళ్లాలని ఆదేశించడమే కాక, కేక్ కటింగ్‌కు అనుమతించకుండా టీసీ తీసుకుని వెళ్లిపోవాలని అవమానకరంగా మాట్లాడారు. దీంతో వారు సాయంత్రం 4.30 గంటల వరకు పాఠశాల బయటే వేచి ఉండి, చివరకు చిన్నారి శ్రీవిద్యను కూడా తమతో పాటు ఇంటికి తీసుకెళ్లాల్సి వచ్చింది. రాత్రి సమయంలో చింతలపూడి వెళ్లేందుకు బస్సు సౌకర్యం లేక బస్టాండ్‌లో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూతురితో కాసేపు సంతోషంగా గడపడానికి వెళ్తే ప్రిన్సిపాల్ వ్యవహరించిన తీరు తీవ్ర వేదన కలిగించిందని తల్లి కన్నీటి పర్యంతమయ్యారు. అయితే పుట్టినరోజుల వేళ తల్లిదండ్రులను మాత్రమే అనుమతించాలనే నిబంధన మేరకు మిగిలినవారిని బయటకు వెళ్లాలని కోరామని, వారే స్వయంగా చిన్నారిని తీసుకుని వెళ్లిపోయారని ప్రిన్సిపాల్ వివరణ ఇచ్చారు.

పుట్టినరోజున పాపకు కొత్త బట్టలు కూడా వేయనివ్వలేదని చూపుతున్న విద్యార్థిని శ్రీవిద్య తల్లి, పెద్దమ్మ

కృషి, క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలు

భీమవరం: కృషి, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగితే జీవితంలో ఏదైనా సాధించవచ్చని తిరుపతి ఐఐటీ ఫౌండర్, డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ విద్యార్థులకు సూచించారు. భీమవరం స్థానిక భారతీయ విద్యాభవన్ స్కూల్‌లో ఐఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఐఐటీ, ఎన్ఐటీ వంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో సీటు సాధించేందుకు కష్టపడి చదవడంతో పాటు కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఎంతో అవసరమని తెలిపారు. విద్యార్థులు తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధన కోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. భవన్ స్కూల్స్ చైర్మన్ యూకే విశ్వనాథరాజు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, సామంతపూడి శ్రీరామరాజు, కొత్త శ్రీమన్నారాయణ శ్రీనివాస్, మంతెన వెంకట రఘుపతి రాజు, ప్రిన్సిపాల్ గౌరవ్ శర్మ పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, డోర్ నెం. 54-20-1B/3F/06, 3వ అంతస్తు, కెఫ్‌సి మెయిన్, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, విజయవాడ-520008, ఎన్.టి.ఆర్.జిల్లా.

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రవణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 81217 65159 ఆస్తి తనిఖీ కొరకు : 77082 27771

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకుచేత తనకు చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకంచేసిన స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తులు అ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా ఉన్నది ఎక్కడ ఉన్నదో" మరియు "ఎక్కడ ఏమున్నదో అదే" పద్ధతిపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయబడినది మరియు నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత పేరు, చిరునామా : శ్రీమతి. రావి జాన్సీ, భర్త: ఆర్. శ్రీనివాసరావు, డోర్ నెం. 4-328, బస్టాండ్ పెట్రోల్ బంకు దగ్గర, రాయపర్రపాడు, కృష్ణయ్యపాలెం రూరల్, ఎడ్లదొర జిల్లా-521 108.

డిమాండ్ నోటీసు తేదీ : 14-01-2026 బకాయి మొత్తము తేది. 14-01-2026 నాటికి రూ. 47,74,611/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు చెల్లించగలరు. (తదుపరి చెల్లింపులు చేస్తేనే ఇంటిమేషన్ తీసివేయబడును)

సెక్యూరిటీ ఆస్తి వివరములు

ఏలూరు జిల్లా, పెదపాడు మండలం, పప్పాయి గ్రామం, ఆర్.ఎస్.నెం. 458/1బిలోని 148 చదరపు గజాల స్థలం అందు డోర్ నెం. 14-61, అసెస్మెంట్ నెం. 2011లో గ్రామ పంచాయతీ వారిచే జారీ చేయబడిన ఇంటి నెం. 128/2023, తేది. 02-01-2023, గుర్తుపరచు కెపాసిటీలో, కృష్ణా జిల్లా ప్రకారం శ్రీమతి రావి జాన్సీ, భర్త: ఆర్. శ్రీనివాసరావు గారికి చెందినది. ఆస్తికి హద్దులు: తూర్పు : పంచాయితీ రోడ్డు-అ.50.0బు. దక్షిణం: కట్టా పరుచూరి గారి ఆస్తి-అ.45.0బు, పడమట : బోయ తాతన్న మంచి కొండరి ఆస్తి-అ.25.0బు. ఉత్తరం : గోపాడ నారాయణ మ